## విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524 మెదక్ టుడే తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now! 9494117870



RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

మంగళవారం, ఏప్రిల్ 15 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 185


## గిగ్ వర్కర్లకు గుడ్ న్యూస్

### భద్రత బిల్లు రూపకల్పనకు రేవంత్ ఆదేశం



**హైదరాబాద్ :** హైదరాబాద్ గిగ్ వర్కర్లకు భద్రత కల్పించడానికి ఉద్దేశించిన బిల్లు ముసాయిదాను వెంటనే ప్రజాభిప్రాయానికి అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని తుది ముసాయిదాను రూపొందించాలని సూచించారు. గిగ్ వర్కర్లకు భద్రత కల్పించేలా ఈ బిల్లును తయారు చేయాలని అధికారులకు సూచించారు. గిగ్ వర్కర్ల భద్రతపై నేడు ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. వాళ్లకి బీమా, ఇతర హక్కులు కల్పించేలా బిల్లు ఉండాలని అన్నారు. బిల్లు ముసాయిదాను ఆన్‌లైన్‌లో పెట్టి ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని ఆదేశించారు.ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకొని వాటిని పరిశీలించి తుది ముసాయిదాను రూపొందించాలన్నారు. గిగ్ వర్కర్ల చట్టంలో కార్మికుల భద్రతకు సంబంధించి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఏప్రిల్ 25 నాటికి బిల్లు తుది ముసాయిదా సిద్ధం చేయాలన్నారు. మే డే రోజునే చట్టం అమల్లోకి తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేయాలని కార్మికశాఖ ఉన్నాతాధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు జారీ చేశారు.

## పర్యావరణ విధ్వంసంలో తెలంగాణ సర్కార్

# బిజీబిజీ ప్రధాని మోడీ

**హైదరాబాద్ :** హిస్సార్ తెలంగాణలో ప్రకృతి విధ్వంసం కొనసా గుతున్నదని, మూగ జీవాలను చంపేస్తున్నారని ప్రధాని మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లిలోని 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూములను జెసిపిలతో ధ్వంసం చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రా ణులను చంపుతున్నారని ఆరోపి ంచారు. అడ వులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ బిజీగా ఉందని ఘాటు కామె ంట్స్ చేశారు. తాము పర్యావ రణాన్ని కాపా డుతుంటే.. వాళ్లు అటవీ సంపదను సర్వనాశనం చేస్తున్నారని మండిపడ్డారు.



గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని విమర్శించారు .కాగా, తెలంగాణలో ఇప్పటికే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. 400 ఎకరాల భూమి తెలంగాణ ప్రభుత్వానికి చెంది నదని టీజీఐఐసీ ఇటీవల ప్రకటన విడుదల చేయ డంతో దుమారం రేగింది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభు త్వాన్ని విమర్శిస్తూ ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేశాయి. పచ్చని భూములపై బుల్డో జర్లు పంపి చెట్లను విధ్వంసం చేసి వణ్యప్రా ణుల కు నిలువ నీడ లేకుండా చేస్తున్నారనంటూ సర్కారుపై తీవ్రంగా మండిపడ్డాయి.

## ఎవడు అడ్డు వచ్చినా సామాజిక సంస్కరణలు

# ఆపేది లేదు డ్ప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఆదిలాబాద్ :** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలే ఊపిరిగా రాష్ట్రంలో ఆర్థిక, సామాజిక సంస్కరణలతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని, ఎవడు అడ్డువచ్చినా ఆగే ప్రసక్తే లేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరి ంచుకొని మంచిర్యాలలో నిర్వహించిన సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ఆర్థిక అసమానతలతో రాష్ట్రాన్ని చిన్నభిన్నం చేసిన కుహనా రాజకీయ పార్టీలు ఇప్పుడు ఆర్థిక రాజకీయ అరాచకత్వాలతో సంక్షోభం సృష్టించేందుకు పన్నాగం పన్నాయని అన్నారు.దేశంలో భూసం స్కరణలతో పేద వర్గాలకు వెలుగులు నింపిన కాంగ్రెస్ పార్టీ



రాష్ట్రంలోనూ లోపాలను సవరించి పేద రైతులను ఆదుకునేందు కు కార్యాచరణ రూపొందించామన్నారు. అట్టడుగు వర్గాల ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సామాజిక న్యాయం అందించాలని లక్ష్యం తోనే కులగణన చేపట్టి దేశానికి రోల్ మోడల్ గా నిల్చామని భట్టి విక్రమార్క అన్నారు. రాహుల్ గాంధీ పిలుపుమేరకు సామాజిక పరివర్తన కార్యక్రమంలో భాగంగా జై బాపూ, జై భీమ్, జై సంవి ధాన్ నినాదంతో కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్మించి గ్రావిటీ ద్వారా బీడు భూములకు సాగునీరు అందించడమే తమ ధ్యేయమని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత డిజైనింగ్ మార్చి లక్ష కోట్లు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్ట నిర్మించిందని, అది కుంగిపోవడానికి సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం అన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల..

## ఇకపై ఉద్యోగాల్లో



**హైదరాబాద్, ఏప్రిల్ 14:** తెలంగాణలోఎస్సీ వర్గీకరణ జీవో విడుదలైంది. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరి ంచుకుని సర్కార్ ఈ జీవోను విడుదల చేసింది. ఈనెల 8న దీనికి సంబం ధించిన బిల్లును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు సర్కార్ పంపించగా.. అందుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. దీంతో ఇప్పటి వరకు ఒకే విధంగా అమలైన రిజర్వేషన్లు ఇకపై వర్గీకరణ ప్రకారం అందించనున్నారు. ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషల్లో కూడా అధికారులు గెజిట్ విడుదల చేశారు. రాష్ట్రంలో మొత్తం 59 ఉప కులాలను మూడు గ్రూపులకు విభజించారు. గ్రూప్ ఏలో 15 ఉపకులాలకు ఒక శాతం రిజర్వేషన్లు కేటాయించారు. గ్రూప్ బీలో 18 ఉప కులాలకు 9 శాతం, గ్రూప్ సీలో 26 ఉప కులాలకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఎస్సీ వర్గీకరణ అమలు అయిన నేపథ్యంలో ఇకపై ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీలను ఈ గ్రూపుల ప్రాధాన్యత ఆధారంగా భర్తీ చేయనున్నారు.ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈరోజు నుంచి ఎస్సీ వర్గీకరణ అమలులోకి వస్తుందని తెలిపారు.

## ప్రియాంక గాంధీకి పదోన్నతి..

## కాంగ్రెస్ కసరత్తు



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీ పెద్దఎత్తున సంస్థాగత మార్పులకు సిద్ధమవుతోంది. అహ్మదాబాద్‌లో ఇటీవల ముగిసిన సీడబ్ల్యూసీ సమావేశం, ఏఐసీసీ ప్లీనరీలో ఈ మేరకు చాలా స్పష్టమైన సందేశాలు ఇచ్చింది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ కీలక మార్పులకు కసరత్తు చేస్తోంది. పార్టీ కోసం పనిచేసే వాళ్లు ఉండొచ్చు, ఇష్టం లేని వాళ్లు రిటైర్ కావచ్చు..అంటూ మల్లికార్జున్ ఖర్గే అహ్మదాబాద్ ప్లీనరీలో స్పష్టమైన హెచ్చరికలు సైతం చేశారు. పార్టీ సంస్థాగత మార్పుల్లో భాగంగా కాంగ్రెస్ వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా ఎలాంటి కీలక పాత్ర అప్పగించనున్నారనే దానిపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. దీనిపై పార్టీ త్వరలోనే కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పార్టీ అంతర్గత చర్యల్లో దీనిపై ప్రధానంగా చర్చ జరుగుతోందని, పార్టీ ఉపాధ్యక్ష పదవికి ప్రియాంకను ప్రమోట్ చేసే అవకాశాలున్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం.ప్రియాంక గాంధీ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పటికీ నిర్దిష్ట బాధ్యతలు లేవు. అయితే ఇటీవల జిల్లా అధ్యక్షులకు పార్టీలో కీలక పాత్ర ఉంటుందని ఖర్గే ప్రకటించారు.

## నేటి నుంచి తెలంగాణలో

# అమలు కానున్న ఎస్సీ వర్గీకరణ..

**హైదరాబాద్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక ఘట్టానికి శ్రీకారం చుట్టింది. నేటి నుంచి రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయనుంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు, నిబంధనలు జారీ చేయనుంది. అంతే కాకుండా ఈరోజును వర్గీకరణ అమలు తేదీగా పేర్కొంటూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వనుంది. ఉత్తర్వుల తొలికాపీని సీఎం రేవంత్‌రెడ్డికి అందజే ాలని ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం తుది సమావేశంలో నిర్ణయించింది.సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దశాబ్దాల నాటి డిమాండ్ నెరవేర్చిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో 2026 జనాభా లెక్కలు అందుబాటులోకి వచ్చిన తరువాత ఎస్సీ రిజర్వేషన్లు పెంచే విషయాన్ని పరిశీలిస్తామని చెప్పారు. ప్రస్తుతం 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీలకు 15 శాతం



రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయని వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణలో క్రీమీలేయర్ ప్రవేశపెట్టాలన్న కమిషన్ సిఫార్సును ప్రభుత్వం తిరస్కరించిందని ఉత్తమ్ తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు తరువాత ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని చెప్పుకొచ్చారు.గతేడాది ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు తరువాత అక్టోబరులో ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ నియమించింది. జనాభా, అక్షరాస్యత, ఉన్నత విద్య ప్రవేశాలు, ఉపాధి సహా పలు అంశాలపై కమిషన్ లోతైన విశ్లేషణ నిర్వహించి 199 పేజీల నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఇందులో 59 కులాలపై వివరణాత్మక చర్చను పొందుపరిచింది. బహిరంగ విచారణలు, ప్రజల నుంచి వచ్చిన 4,750 విజ్ఞప్తులతో పాటు కార్యాలయానికి ఆఫ్‌లైన్, ఆన్‌లైన్లో వచ్చిన 8,681 వినతులను కమిషన్ పరిశీలిం చింది. మొత్తం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా వర్గీకరి ంచింది.ఇక ఈ వర్గీకరణ విధానంలో గ్రూప్–1లో అత్యంత వెనుకబడిన కులాలు.. గ్రూప్–2లో మధ్యస్థ స్థితిలో ఉన్న లబ్ధిపొందిన కులాలు.. గ్రూప్–3లో మెరుగైన ప్రయోజనాలు పొందిన కులాలు ఉండనున్నాయి.

## ఎపి అభివృద్ధికి ప్రవాసాంధ్రులు

# సహకరించాలి చంద్రబాబు

**గుంటూరు:** చరిత్రలో ఎప్పుడూ లేని సంక్షేమ పథకాలను ఏపీలో అందిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. గత వైసీపీ పాలకులు అమరావతిని ఎడారి అన్నారని మండిపడ్డారు. రాజధానిని ధ్వంసం చేసి పైశాచిక ఆనందం పొందారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాకతో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం పొన్నెకల్లులో నేడు జరిగిన కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లు అర్పించారు . అనంతరం పొన్నెకల్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ, ప్రపంచంలోని చాలా దేశాల్లో తెలుగు వారు ఉన్నారని అన్నారు. చాలా చోట్ల అత్యధిక సంపాదన తెలుగు వారిదేనని సీఎం



చంద్రబాబు చెప్పారు.ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని అన్నారు. మార్గదర్శి బంగారు కుటుంబంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో మన దేశంలో మౌలిక వసతులు చాలా వచ్చాయన్నారు. అందుకే ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చామని గుర్తుచేశారు. ప్రైవేటు భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పని చేస్తున్నామని అన్నారు. పొన్నెకల్లు గ్రామంలో ఇంకా 300 మందికి ఇంకా మరుగుదొడ్లు లేవని తెలిపారు. ఆరు నెలల్లో వారందరికి మరుగుదొడ్లను తమ ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. పొన్నెకల్లు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని అన్నారు. 24 ఇళ్లల్లో ఇంకా విద్యుత్ సౌకర్యం లేదని.. ఆ ఇళ్లల్లో వెంటనే సోలార్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.గత ఐదేళ్లు వైసీపీ పాలనలో భయానక పరిస్థితులు ఉన్నాయని ఆరోపించారు. గత ఎన్నికల్లో 94 శాతం అభ్యర్థులు గెలిచారని గుర్తుచేశారు.

## కేసీఆర్ ప్రభుత్వంలోనే

## కుర్మలకు గౌరవం హరీశ్‌రావు



**హైదరాబాద్ :** కుర్మ జాతిని గౌరవించింది కేసీఆర్ ప్రభుత్వమే అని మాజీ మంత్రి, సిద్ధిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా తెల్లా పూర్ మునిసిపాలిటీ పరిధిలోని తెల్లాపూర్ గ్రామంలో ఉన్న బీరప్ప స్వామి దేవాల యంలో జరుగుతున్న జాతర మహో త్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లన్న దేవున్ని కుల దైవంగా భావించే కుర్మలకే కొమురవెల్లి మల్లన్న దేవాలయ చైర్మన్ పదవి కేటాయించామని గుర్తుచేశారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టుతో మల్లన్న దేవుని పేరును చరిత్ర పుటల్లో నిలిపామని హరీశ్‌రావు గుర్తుచేశారు. మల్లన్న సాగర్, కాళేశ్వరం నుంచి ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించి కరువులేకుండా తెలంగాణను సుభిక్షంగా పాలించిన ఘనత కేసీఆర్‌దే అని అన్నారు. మల్లన్నకు 10 ఏళ్లు పట్టువస్త్రాలు సమర్పించే అవకాశం తనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**బోధించు,సమీకరించు,పోరాడు అనే నినాదాలతో సంఘటితం చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ విద్య లేనిదే విముక్తి లేదు అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం**



**సిద్దిపేట జిల్లా సిద్దిపేట్** బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు బీసీ సంఘం నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య...

## పీడిత ప్రజల విముక్తి ప్రధాత
# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

**సిద్దిపేట జిల్లా సిద్దిపేట :** అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పిడిఎం,బీడీఎస్ ఎఫ్పిఎఫ్టియు ఆధ్వర్యంలో సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పిడిఎం రాష్ట్ర కోకన్వీనర్ కొమ్ము దుర్గారాం, బహుజన ప్రజాస్వామ్య విద్యార్థి సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బెట ఆనంద్ లు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న జన్మించారని ఆయన ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త,రాజకీయ నేత, సంఘ సంస్కర్తగా కీర్తికెక్కారని చెప్పారు.వారు కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి,లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి (డాక్టరేట్) పట్టాలను పొంది ఆరోజుల్లోనే చాలా అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారని తెలిపారు.న్యాయ,సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశారని మొదట్లో



న్యాయవాదిగా, అధ్యాపకుడిగా,ఆర్థికవేత్తగా కూడా సేవలందించారని ఆ తరువాతి కాలంలో భారతదేశ స్వాతంత్ర్యం,పత్రికా ప్రచురణ,దళితుల సామాజిక,రాజకీయ హక్కులతో పాటు భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారని చెప్పారు.1956లో అంబేద్కర్ బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధ మతం స్వీకరించారని తెలిపారు.నాటి కేంద్ర ప్రభుత్వం 1990లో దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారత రత్నను ప్రకటించి అంబేద్కర్ ను గౌరవించిందన్నారు.అంబేద్కర్ స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా కూడా వ్యవహరించారని తన జీవిత కాలమంతా కూడా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటాలు చేశారని ప్రస్తుతం మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన మహిళ సమాఖ్య సిద్దిపేట జిల్లా కన్వీనర్ కొండ వర్షా,సినీ కమేడియన్ సుబ్బు,కాంగ్రెస్‌పార్టీసీనియర్‌నాయకులు ఎర్ర కృష్ణ పాల్గొన్నారు.

# నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు.

**డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్ అన్నారు**

**మెదక్ ఏప్రిల్ 14 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేశారుమెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హపీజ్ మోల్సాబ్‌మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులురాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త డా. బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ సమాజంలో నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని ఆయన కొనియాడారు. అనంతరం మెదక్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు హపీజ్ మోల్సాబ్ మాట్లాడుతూ రాజ్యాంగ పితామహుడు డా.



భీంరావ్ అంబేద్కర్ అని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం తరువాత దేశాన్ని సరైన దిశలో ముందుకు తీసుకెళ్ళడంలో ఆయన పాత్ర మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, తాజా మాజీ కౌన్సిలర్ దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మేడి మధుసూదన్ రావు, హరిత, జ్యోతి క్రిష్ణ, దాయర రవి, రాగి అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు భరత్ గౌడ్, సుభాష్ చంద్రబోస్, రమేశ్ గౌడ్, మంగ మోహన్ గౌడ్, గూడూరి అరవింద్, గాడి రమేశ్, ఉమర్, నాగరాజు, యండి సూఫి, గూడూరి క్రిష్ణ, లల్లూ, ముజాం బిల్,సలీం లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాల సాధన దిశగా

**నేటి యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలి. జిల్లా అధనపు ఎస్పీ. ఎస్ మహేందర్ అన్నారు**

**మెదక్ ఏప్రిల్ 14 మెదక్ టుడే న్యూస్ ప్రతినిది** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా అధనపు ఎస్పీ.ఎస్ మహేందర్ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, దళిత హక్కులకు మార్గదర్శకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధనపు ఎస్పీ.ఎస్ మహేందర్ మాట్లాడుతూ%% భీంరావ్ రాంజీ అంబేద్కర్ ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని అంటరానితనం, కుల



నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని స్వాతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పిఅని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని



రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహానీయుడని కొనియాడారు. అంబేద్కర్ గారి ఆశయాల సాధన దిశగా నేటి యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాయుధ ధళ ల రంగా నాయక్ మరియు రిసర్వ్ ఇన్స్పెక్టర్ శైలెందర్ మరియు రిసర్వ్ ఎసై లు నరేశ్ మహిపాల్ సుభాష్ మరియు సిబ్బంది పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

**మెదక్ ఏప్రిల్ 14 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** ఈ సందర్భంగా గడ్డం కాశీనాథ్ మాట్లాడుతూ బాబా సాహెబ్ సంఘసంస్కర్తగా అంటరానితనాన్ని కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి గా రాజ్యాంగ శిల్పి గా రాజ్యాంగ నిర్మాత గా ఈ దేశ సంరక్షణ కోసం విశేష కృషి చేశారని బౌద్ధ ధర్మాన్ని స్వీకరించి భారత దేశ కీర్తిని పెంచిన మహోజ్వల నేతగా ఎన్నో గొప్ప రచనలను రూపొందించిన..మహనీయుడు అన్నారు .. సంగ సంస్కరణలను తీసుకొచ్చిన బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి భారతీయ. జనతా పార్టీ తరఫున నివాళులు అర్పిస్తూ.. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్. ప్రధాన కార్యదర్శి



ఎం.ఎల్.ఎన్ రెడ్డి. పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్ పటేల్ కన్వీనర్ కొండల్ సుభాష్ గౌడ్ నల్లాల విజయ్ కల్కి నాగరాజు బిజెపి ఓబీసీ ఉపాధ్యక్షుడు



గోవిందరాజ్ రాహుల్ సన్నీ సాయిదీప్ కిరణ్ అల్లం మధు చైతన్య బుద్ధి ఆంజనేయులు గుండు మల్లేశం లోకేష్ బీజేవైఎం ఓబిసి జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మహనీయుడికి ఘన నివాళి

**రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కే దక్కుతుందని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు మల్లికార్జున గౌడ్, బట్టిజగపతి లు అన్నారు.**

**మెదక్ ఏప్రిల్ 14 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మెదక్ జిల్లా కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు మల్లికార్జున్ గౌడ్ బట్టి జగపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి మెదక్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నాయకులతో కలసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్లు ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, బట్టి.జగపతి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిల్ల ఆంజనేయులు లు మాట్లాడుతూ...రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. స్వేచ్ఛ సమాన త్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అని కొనియాడారు.భారతదేశ స్వపరిపాలన ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంగా



డా. బాబా సాహెబ్ అంబేద్కర్ దేశ రాజ్యాం గాన్ని తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ముందుచూ పుతో బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందన్నారు. అంబేద్కర్ ఆశయాలను తెలంగాణ తొలి ప్రభుత్వం, దళితబంధు సహా పలు పథకాల రూపంలో అమలు చేసిందని, పదేండ్ల కాలంలోనే సత్ఫలితాలనిచ్చాయని అన్నారు పాలనలో అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించేందుకు తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి, డా. బీ ఆర్ అంబేద్కర్ పేరు పెట్టుకున్నామన్నారు. భారత జాతి గౌరవాన్ని ఆకాశమంత ఎత్తున నిలిపిన ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించేందుకు, ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా 125 అడుగుల అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహ రూపాన్ని రాష్ట్రంలో నిలుపుకున్నామన్నారు.ఈ

# మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి

**మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం ఏప్రిల్ 14 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం కూచంపల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతిని ఘనంగా నిర్వహించారు గ్రామ స్పెషల్ ఆఫీసర్ మరియు మండల ఎంఈఓ మధుమోహన్ పంచాయతి సెక్రటరీ ప్రవీణ్ మాజీ సర్పంచులు జండా కాడి దేవా గౌడ్ శేరి మహేందర్ రెడ్డి మెదక్ జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి సభ్యులుకొంపల్లి సుభాష్ రెడ్డి జడ్.పి.హెచ్.ఎస్ విద్యా కమిటీ మాజీ చైర్మన్ కర్ణం రామకృష్ణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గొల్ల బోయిన నాని వారు మాట్లాడుతూసమాజంలో ఎదురైన అసమానతలు తొలగించేందుకు అహర్నిశలు శ్రమించి అణగారిన వర్గాల హక్కుల కోసం రాజ్యాంగ నిర్మాణంలో భాగస్వామ్యమై ముఖ్య భూమిక పోషించిన మహానేయుడు బిఆర్ అంబేద్కర్ అని తెలియజేస్తూ తాను చదువుకొని సమాజమంతా చదువుకునేందుకు హక్కులను కల్పించి సమాజానికి ఆదర్శంగా నిలిచిన మహనీయునికి ఘన నివాళులు అర్పించడం జరిగింది అందరి హక్కుల కోసం పోరాడి అన్ని వర్గాలకు న్యాయం



చేకూరేలా కృషి చేసిన గొప్ప మహా నియుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారు అన్నారు అంబేద్కర్ యువజన సంఘం తో పాటు గ్రామంలోని వివిధ సంఘాలు సమక్షంలో నిర్వహించడం జరిగింది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాన్ని అందిస్తూ ఆయన ఆశయాలు కొనసాగేలా కృషి చేయాలనివారు కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ పురోహితులు వేణు శర్మ గ్రామ వివిధ పార్టీల నాయకులు లింగంపల్లి శేఖర్ రెడ్డివడ్ల నవీన్ చారీ కే బయన్న ఆకుల యాదగిరి ఆదిల్ పాషా వీరప్ప గారి సతీష్



గౌడ్ నామ్ అశోక్ వీరప్ప గారి రమేష్ గౌడ్ తొగిట చిన్న మల్లయ్య కొజ్జాపురం ఏసయ్య తలారి కిష్టయ్య అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నాని ఉపాధ్యక్షడు కర్రే రాజు నాయకులు లింగాల సంతోష్ లింగంపల్లి శ్రీనివాస్ దుర్గారి రమేష్ దుర్గారి రవి మద్దెల సుధాకర్ దుర్గరి ప్రసాద్ పంపం కిష్టయ్య రాద్వ లక్ష్మణ్ లింగాల అనిల్ లింగాల ఉదయ్ తుడుం ప్రశాంత్ కర్రే నవీన్ మల్లన్ననోలా రమేష్ వంశీ ప్రవీణ్ ప్రదీప్ అంబేద్కర్ సంఘం ప్రతినిధులు గ్రామ ప్రజలుతదిపాల్గొన్నారు

# వడియారం గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**చేగుంట ఏప్రిల్ 14 మెదక్ టుడే న్యూస్:** చేగుంట మండలం వడియారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అంకన్న గారి వెంకట్ గౌడ్ మాట్లాడుతూ మా వడియారం గ్రామంలో గత 15 సంవత్సరాల నుండి ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. రేపటి పిల్లలు ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడలో నడవాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయపాల్ రెడ్డి, యువజన సంఘ సభ్యులు పులి రమేష్, కమలాకర్, నాగరాజు,గుని మల్లేష్ దాసరి శేఖర్, దాసరి మహేష్,చిప్ప శ్రీను, బాల్ కిషన్,బాలేష్,బాగులు,పాల్గొనడం జరిగినది





# అంబేద్కర్ జయంతి వేడుకలు

**చేగుంట,ఏప్రిల్,14,మెదక్ టుడే న్యూస్ :** చేగుంట మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవం జరుపుకోవడం జరిగింది కొలుపుల రామమస్వామి మాట్లాడుతూ, అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే ఇద్దరికీ ఒక ముఖ్యమైన ప్రత్యేక స్థానం ఉంది 1891లో మహాత్మ జ్యోతిరావు పూలే చనిపోవడం అదే సంవత్సరం బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మించడం సమాజానికి ఈ విధంగా మహానుభావులు వస్తున్నారు అందులో బాబా సాహెబ్ అంబేద్కర్ ఎన్నో అవమానాలను ఎదుర్కొని మహర్ చెరువులో ఉద్యమం ద్వారా నీళ్లను ముట్టుకోవడం దళిత వర్గాలకు ఆశాజ్యోతి గా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు మార్గదర్శకుడిగా ఎన్నో కార్యక్రమాలు చేసి మన భారతదేశానికి రాజ్యాంగ నిర్మించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి ఈరోజు మెడలో దండ వేసి ఫోటో దిగడం కాదు అంబేద్కర్ ఆశయాలను ముందుకు నడిపించండి పై యువతకు మార్గం మార్గదర్శకుడు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని యువతకు



పిలుపునివ్వడం జరిగింది. జై భీమ్ ఇందులో పాల్గొన్నవారు కొలుపుల రామస్వామి ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు బక్క సాయి బాబా కోశాధికారి నీళ్ల రాములు ఉపాధ్యక్షులు. కోన్మండ శంకర్ సలహాదారులు బొల్లారం ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా
# అంబేద్కర్ జయంతి ఉత్సవాలు..



**పాపన్నపేట,ఏప్రిల్,14,మెదక్ టుడే న్యూస్:** పాపన్నపేట బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహిం చారు.అంబేద్కర్ చిత్రపటానికి పుష్పా ంజలి సమర్పించారు.సమాజం కోసం ఆయన చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. మండల అధ్యక్షుడు బికొండ రాములు,మాజీ సర్పంచ్ ఇమ్మానియల్,సతీష్,బాబు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకొరకు రోడ్ ఎక్కిన లబ్ధిదారుల ఆందోళన

**న్యాయం చేయాలని డిమాండ్ చేసిన లబ్ధిదారులు**





**చేగుంట,ఏప్రిల్,14,మెదక్ టుడే న్యూస్:** చేగుంట మండల కేంద్రంలో గత ప్రభుత్వ హాయంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇచ్చింది, లబ్ధిదారుల ఎంపిక చేయకపోవడంతో ఎవరికి ఆ ఇండ్లను ఎవరికి ఇవ్వకపోవడంతో ఆ ఇండ్లు అలాగే ఉండిపోయాయి, కొంతమంది లబ్ధిదారుల పేర్లు లిస్టులో ఉన్నాయని ఆ ఇల్లు మాకు ఇవ్వాలని సూచించిన ఎవరికి ఇవ్వకపోవడంతో గత ఐదు రోజుల క్రితం లిస్టులో పేర్లు ఉన్న లబ్ధిదారులు డబల్ బెడ్ రూమ్ ఇళ్లల్లోకి వెళ్లి నివసిస్తున్నారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు డబల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో ఉంటున్న వారిని బయటకు పంపించేసి ఆ ఇంళ్లకు తాళాలు వేసి సీల్ చేశారు, ఇళ్లలో నుండి వెళ్లిపోమనడంతో లబ్ధిదారులు తలదాచుకునేది ఎక్కడ అని కిరాయిలు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నామంటూ నేడు చేగుంట మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద ధర్నా రాస్తారోకో కు దిగారు, విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్నికి చేరుకొని ఆందోళన శాంతింప చేసి ఆందోళన విరమింప చేశారు, ఈ సందర్భంగా ఆందోళన చేపట్టిన మహిళలు మాట్లాడుతూ గతంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి పెట్టారని తమ పేర్లు లిస్టులో వచ్చి మాకు డబల్ బెడ్ రూమ్ లు వచ్చాయని ఎంతో సంతోషించామని తీర ఎంపిక ప్రక్రియ నిలిపివేయడం జరిగిందని దీంతో అద్దె ఇళ్లలో ఉంటూ ఇంటి అద్దెలు చెల్లించలేక ఇబ్బందులకు గురవుతున్నామని వారు వాపోయారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మాకు న్యాయం చేయాలని, లిస్టులో పేర్లు ఉన్న వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లనువెంటనేఇవ్వాలనివారుడిమాండ్చేశారు,

# సోమవారం రోజు మాదిగ జేఏసీ మెదక్ జిల్లా అధ్యక్షులు కర్రె రమేష్ మాదిగ ఆధ్వర్యంలో ఉద్యమాల గడ్డ ఓయు


## ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కి ఘననివాళులు

**మెదక్ ఏప్రిల్ 14 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

ఏప్రిల్ మాసం అంటేనే మహనీయుల జయంతి ఉత్సవాలు డాక్టర్,, బాబా సాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర.డాక్టర్,, బాబా సాహెబ్ గా ప్రసిద్ధి పొందిన భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత దేశంలో అణగారిన వర్గాల, ఆర్థిక , సామాజిక సాధికారికత కోసం తన జీవితం అంతా చివరి వరకు పోరాటం చేశారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా అంబేద్కర్ విశేష శ్రమకోర్చి రాజ్యాంగం రచన చేయడం ఆయన జీవితంలో ప్రముఖ ఘట్టం. ధర్మశాస్త్ర పండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నేత, స్వతంత్ర భారత తొలి న్యాయ మంత్రి, జాతీయోద్యమంలో తొలి దళిత నేత, వృత్తి రీత్యా లయర్, బౌద్ధుడు, తత్వవేత్త, మానవ శాస్త్ర అధ్యయన కర్త, చరిత్ర కారుడు, ప్రసంగికుడు, రచయిత, అర్థికవేత్త, పండితుడు, సంపాదకుడు, విప్లవకారుడు, బౌద్ధ ధర్మ పునరుద్ధరణకర్త, ఇలా ఆ మహనీయుడి గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి బాల్యంలో అడుగడుగునా ఛీత్కారాలు, అవమానాలకు గురాయి తను పేదరికాన్ని ఏదురుకొంటూ స్వయం కృషి , స్వయప్రతిభతో ఎదిగి స్వతంత్ర భారత తొలి కేంద్ర మంత్రి పదవిని అలంకరించే స్థాయికి చేరుకున్నారు.తన జీవితాంతం అణగారిన వర్గాల గొంతుకను వినిపించి, వారి సాధికరికతకు డా ,, బాబా సాహెబ్ అంబేద్కర్ పాటుపడ్డారు. కొలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి ఆర్థిక శాస్త్రంలో గౌరవ డాక్టరేట్ లు అలాగే , ప్రపంచ ప్రఖ్యాత విద్య సంస్థల్లో న్యాయ,రాజకీయ, శాస్త్ర ల్లో పరిశోధనలు చేశారు.విద్యాభ్యాసం తర్వాత ఆర్థిక వేత్తగా, ప్రొఫెసర్ గా, న్యాయవాదిగా, అనేకమైన పాలు పాత్రలు పోషించారు. ఆ తరువాత జాతీయోద్యమంలోకి వారు వచ్చారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత దళిత రాజకీయ హక్కులు , సామాజిక స్వేచ్ఛ కోసం పనిచేశారు. రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షుడిగా సేవలందించి ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగం తయారీలో కీలక పాత్ర పోషించారు. అలాగే రిజర్వ్ బాంక్ ఆఫ్ ఇండియా స్థాపనలో అంబేద్కర్ పాత్ర ఉంది. హిల్టన్ యంగ్ కమిటీకి డా,, బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన భావనతో ఆర్బీఐ ఏర్పాటయింది.డా,, బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితాంతం అణగారిన వర్గాల కోసం పోరాడి, వారికి ఆశాజ్యోతిగా నిలిచారు. తన జీవిత చరమంకంలో బౌద్ధ మతాన్ని స్వీకరించారు. గౌతమ బుద్ధుని బోధనలకు ప్రభావితమైన డా,, బాబా సాహెబ్ అంబేద్కర్,,, బౌద్ధుడిగా మారారు. అంటరానితనంపై ఆయన పురించిన సమరశంఖం నెటికీకూడ నీప్పుకానికలగా జ్వలిస్తూనే ఉంది. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడయన. కుల, మత, రహిత ఆధునిక భారతావనికి కోసం అంబేద్కర్ తన జీవిత కాలం పోరాటం చేశారు. దళితుల నాటి సమాజంలో ఉన్న వివక్షను పారాద్రోలాడానికి అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. డా,, బిఆర్ అంబేద్కర్ 1891లో ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ లోని అంబవాడేలో రాంజీ బీమాబాయి దంపతులకు జన్మించారు. తండ్రి నాటి బ్రిటిష్ భారతీయుల సైన్యంలో "సుబేదర్ గా" పని చేశారు. అంబేద్కర్ చిన్నతనం నుంచి అంటరానితననికి బదితుడయ్యారు. మెహర్ కులానికి చెందిన ఆయన్ని అప్పట్లో తరగతి గది బయట కుర్చోపెట్టేవారు. అగ్రవర్ణాల ఆధిపత్య పోరుని తట్టుకొని 1900 ప్రభుత్వ పాఠశాలలో చేరి అప్పటి నుంచే హేళనలు , హావమనలపై తిరగబడ్డాడు. ఈ వివక్షలన్నిటిని ఎదురుకొంటూ మెట్రిక్యులేషన్ అత్యధిక మార్కులతో పాస్ అయ్యారు.బి.ఏ ఉత్తీర్ణులైన అంబేద్కర్...ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్ళారు. కొలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రపంచ ప్రఖ్యాతి విద్య సంస్థల నుంచి పీజీ, పి హెచ్ డి , న్యాయ శాస్త్రంలో , పి హెచ్ డి చదువులు పూర్తి చేశారు. విదేశాలలో ఎకనామిక్స్ డాక్టరేట్ పొందిన మొట్టమొదటి భారతీయుడిగా గుర్తింపు పొందారు డా,, బాబా సాహెబ్ అంబేద్కర్.భారత్ కు తిరిగి వచ్చి దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపైన దృష్టి పెట్టారు. ఈ సమస్యలను ఏదురించాలంటే విద్య ఒక్కటే మార్గమని భావించారు. తనలా అంటరానితనన్ని ఎవ్వరు ఎదుర్కొరదని చిన్ననాటి నుంచే తనను తాను రక్షించుకోవడమే కాకుండా అంటరానితనాన్ని నిర్మూలించే ప్రయత్నం చేశారు.సామాజిక విశ్లేషకులు, మరియుఅంబేద్కర్ దళిత యువరత్న అవార్డు గ్రహీత, కర్రె, రమేష్ మాదిగ కార్యక్రమంలో కర్రె హేమలత రాజు బాబు సురేష్ తదితరులు పాల్గొన్నారు



# భారత రాజ్యాంగాన్ని గౌరవించాలి



**పాపన్నపేట,ఏప్రిల్,14,మెదక్ టుడే న్యూస్:** కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్ పేర్కొన్నారు.పాపన్నపేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు.తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు.రాజ్యాంగ నిర్మాత చిత్ర పటానికి పుష్పాంజలి సమర్పించారు ఈసందర్భంగా భాజపా మండల అధ్యక్షుడు బికొండ రాములు,గ్రామ మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్,మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుమ్మరి విట్టల్,మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు గడీల శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు నరేందర్ గౌడ్,నిటలాక్షప్ప,ఖలీమ్,ప్రవీణ్ గౌడ్,లక్ష్మణ్, యువజన సంఘం సభ్యులు నాని,సామెల్, రాజు,దనుబాబుహరీష్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆత్మ బంధువు అంబేద్కర్ : ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, శంకర్‌నాయక్





**నల్లగొండ విద్యా విభాగం (రామగిరి), ఏప్రిల్ 14 :** అణగారిన వర్గాల కోసం హక్కులు, చట్టాలను రూపొందించిన ఆత్మ బంధువు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం డీఈఓ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ పాల్గొని మాట్లాడారు. నిమ్న కులంలో పుట్టి ఎన్నో అవమానాలకు గురై, చదువు నేర్చుకుని అంబేద్కర్ ప్రపంచ మేధావిగా నిలబడ్డారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హక్కులను రూపొందించడం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి ప్రపంచ మేధావి మన దేశంలో పుట్టడం అందరికీ గర్వకారణమని కొనియాడారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేశారని, ప్రపంచ మేధావులలో ఆయన ఒకరని, ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.౹అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. దేశంలో, ప్రపంచంలో ఎటువైపు చూసినా అంబేద్కర్ మార్కు కనిపిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం భూ భారతి పోర్టల్‌ను ఈరోజు నుండే అమలులోకి తీసుకురానుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఈ రోజే భూభారతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని, ఈరోజు చరిత్రలో నిలిచిపోయే రోజని ఆమె అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. చదువును ఆయుధంగా చేసుకుని సామాజిక మార్పు తీసుకొచ్చిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. మన దేశ పరిస్థితులను అధిగమించి ఎలా ముందుకు వెళ్లాలో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. అనంతరం ఎమ్మెల్సీలు భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రమేశ్, ఇన్‌చార్జి సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేశ్, బీసీ సంఘం నాయకులు చక్రహరి రామరాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ ఉత్సవ వేడుకలు:



**చేగుంట,ఏప్రిల్,14,మెదక్ టుడే న్యూస్:** చేగుంట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన మాల సంఘ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని, రాజ్యాంగ రచనలో, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపనలో, అనగారిన వర్గాల అభివృద్ధి లో కీలక పాత్ర వహించాడని, గొప్ప ప్రజాస్వామ్యవాదని, కుల, మత, భాష ఆధారంగా విభజన ఉండరాదని, ఆర్య ద్రవిడ విభజన వలన ప్రయోజనం పొందే సమయంలో ఆర్య దండయాత్ర సిద్ధాంతాన్ని వ్యతిరేకించాడని వారన్నారు. ఈ కార్యక్రమంలో , మాల సంఘ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# నిజంగా దెయ్యమే!



'సార్.. నా పేరు సాహితి. ఓ అన్‌నోన్ నంబర్ నుంచి ఫోన్ కాల్స్ వస్తున్నాయి. లిఫ్ట్ చేయగానే భయంకరమైన సౌండ్స్ వినిపించాయి. భయంతో ఫోన్ పెట్టేస్తే.. మళ్లీ కంటిన్యూస్‌గా కాల్స్ వస్తూనే ఉన్నాయి. భయపడి ఫోన్ స్విచ్చాఫ్ చేసి.. మధ్యాహ్నం కాసేపు నిద్రపోయా. మా తమ్ముణ్ని ఎవరో హత్య చేసినట్టు పీడ కల వచ్చింది. భయంతో లేచా. తమ్ముడి కోసం వెదికా. ఎక్కడా కనిపించలేదు. ఏం చెయ్యాలో తెలీక కంప్లయింట్ ఇవ్వడానికి వచ్చా' ముఖానికి పట్టిన చెమటను తుడుచుకొంటూ కంగారుగా చెప్తూ పోయింది సాహితి.'మేడమ్.. డోంట్ వర్రీ. ముందు మీరు కాస్త ఈ మంచినీళ్లు తాగండి' సావధానపరిచాడు ఇన్‌స్పెక్టర్ రుద్ర. ఐదు నిమిషాలు గడిచాయి. హెడ్ కానిస్టేబుల్ రామస్వామిని డీటెయిల్స్ రాసుకొమ్మని సైగ చేసిన రుద్ర.. 'సాహితి గారు. ఇప్పుడు చెప్పండి. మీ తమ్ముడి వయస్సు ఎంత? ఏం చేస్తాడు? అసలేం జరిగింది?' అని అడిగాడు.'సార్.. మేం శ్రీమంతులం. నాన్నకు విదేశాల్లో చాలా బిజినెస్‌లు ఉన్నాయి. అయితే, కారు యాక్సిడెంట్‌లో అమ్మా, నాన్న ఇద్దరూ చనిపోయారు. దీంతో పదేండ్ల తమ్ముడి ఆలనాపాలన నేనే చూసుకోవాల్సి వచ్చింది. బంధువులంతా హైదరాబాద్‌లోనే ఉండటంతో ఇక్కడికి మకాం మార్చాం. ఈ రోజు మార్నింగ్ ఎప్పటిలాగే సింగపూర్, క్యూబా ఇలా మరికొన్ని దేశాల్లో ఉన్న మా వ్యాపారాలకు సంబంధించిన అప్‌డేట్స్‌ను సెక్రటరీ నుంచి తెప్పించుకొన్నా. ఇంతలో అన్‌నోన్ నంబర్ నుంచి కాల్స్ రావడం, భయానక శబ్దాలు వినిపించడం మొదలైంది. తమ్ముడు కనిపించకుండా పోయాడు..' అని భయపడుతూ చెప్పింది సాహితి 'పర్లేదు మేడమ్..' అని చెప్పిన రుద్ర ఏదో ఫోన్ రావడంతో మాట్లాడుతున్నాడు. ఇంతలో.. 'మేడమ్.. మీకు ఏయే దేశాల్లో బిజినెస్‌లు ఉన్నాయ్?' ఆత్రుతగా అడిగాడు రామస్వామి. 'సింగపూర్‌లో వ్యవసాయ భూములు ఉన్నాయి. క్యూబాలో షేర్ మార్కెట్ ట్రేడింగ్ కంపెనీలు ఉన్నాయి. ఇంకా..' అని సాహితీ చెప్తూ ఉండగా.. అదివిన్న రుద్ర.. 'బాబాయ్..' అంటూ గట్టిగా కసురుకొన్నాడు. ఇంతలో ఇంటికి వెళ్తానన్న సాహితితో.. 'మేడమ్.. కలలో ఓ వ్యక్తి మీ తమ్ముణ్ని చంపుతూ కనిపించాడన్నారు కదా? అతని ముఖం గుర్తుందా?' అడిగాడు రుద్ర.'ఉంది' అన్నట్టు తలూపిందామె. 'అతను మీకు తెలిసిన వ్యక్తేనా?' అని అడిగాడు. అతణ్ని తానెప్పుడూ చూడలేదని బదులిచ్చింది. ఇంతలో అక్కడికి వచ్చిన రామస్వామి.. 'సార్.. మీరు అడిగిన స్కెచ్ ఆర్టిస్ట్ అవుట్ ఆఫ్ స్టేషన్. రేపు మార్నింగ్ వస్తాడట' అని అనడంతో.. సాహితిని మార్నింగ్ స్టేషన్‌కు రమ్మన్న రుద్ర.. ఆమె తమ్ముడిని వెదకడానికి ఇద్దరు కానిస్టేబుల్స్‌ను సాహితితో పంపించాడు. తర్వాత సాహితి ఇచ్చిన కంప్లయింట్ చూస్తూ అందులో ఆమె రాసిన ఫోన్ నంబర్‌ను చూడగానే రుద్ర ఒకింత ఆశ్చర్యపోయాడు.లిఫ్ట్ చేశారు. అది జరిగిన మరునాడే వాళ్లు యాక్సిడెంట్‌లో చనిపోయారు. ఈ విషయం మా ఇన్వెస్టిగేషన్‌లో తేలింది. అందుకే వాళ్ల యాక్సిడెంట్ గురించి మిమ్మల్ని అడిగా. ఇక, నిన్న మార్నింగ్ గేమ్స్ ఆడుతూ.. మీ తమ్ముడు కూడా ఆ కాల్ లిఫ్ట్ చేశాడు. ఇప్పుడు ఇలా చనిపోయాడు. నిన్న మీరు కూడా ఆ ఫోన్ లిఫ్ట్ చేశానన్నారు. అందుకే, చెప్తున్నా.. కాస్త జాగ్రత్త' అంటూ రుద్ర చెప్పడంతో సాహితికి ముచ్చెమటలు పట్టాయి.'సార్.. నాకు చాలా భయంగా ఉంది. ఒంటరి ఆడదాన్ని. ఇప్పుడు ఒక్కదాన్నే ఇంట్లో ఎలా ఉండాలి?' అంటూ భయపడిపోతున్న సాహితితో.. 'ఒంటరిగానే మీ దత్తత తల్లిదండ్రులను, వాళ్ల బిడ్డను మొత్తంగా ఓ ఫ్యామిలీనే పొట్టనబెట్టుకొన్న మీకు.. దెయ్యం అంటే ఓ లెక్క?? మీరే ఓ దెయ్యం' అంటూ కోపంగా అరిచాడు రుద్ర. అది విన్న సాహితి.. 'ఏం మాట్లాడుతున్నారు?' తనను తాను గొప్ప శ్రీమంతురాలిగా పరిచయం చేసుకొన్న సాహితి.. సింగపూర్‌లో వ్యవసాయ భూములు, క్యూబాలో షేర్ మార్కెట్ ట్రేడింగ్ కంపెనీలు ఉన్నాయంటూ రామస్వామికి చెప్పింది. నిజానికి సింగపూర్‌లో వ్యవసాయం చేయడానికి మచ్చుకైనా వ్యవసాయ భూమి ఉండదు. క్యూబాలో షేర్‌మార్కెట్లు లేనేలేవు. ఇదే విషయం రుద్రకు సాహితిపై తొలి అనుమానాన్ని కలిగించింది. పైగా కలలో కనిపించిన హంతకుడిని తాను జీవితంలో ఇంతవరకూ చూడలేదని సాహితి చెప్పడం రుద్రలో అనుమానాన్ని మరింతగా పెంచింది. శాస్త్రవేత్తల అధ్యయనం ప్రకారం.. మనకు కలలో కనిపించే వ్యక్తులు మనకు పరిచయస్తులు లేదా మనం ఇంతకు ముందు చూసిన వారై మాత్రమే ఉంటారు. అయితే, సాహితి దీనికి విరుద్ధమైన సమాధానం చెప్పడంతో ఆమె సంగతి చూద్దామని తన కజిన్ స్నేహిల్‌ను ఓ కిల్లర్‌గా తెరమీదకు తీసుకొచ్చాడు రుద్ర.అప్పటికే మూడు హత్యలు చేశాడని పోలీసులు అనడంతో తన తమ్ముడి హత్యను కూడా స్నేహిల్‌పై తోసేయడమే కాదు.. కలలో తాను చూసింది కూడా అతణ్నేనని సాహితి అబద్ధం చెప్పింది. ఇక.. భూటాన్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్ అనేవే ఉండవు. అయితే, సాహితి రెడ్ సిగ్నల్ క్రాస్ చేసి యాక్సిడెంట్‌కు గురయ్యారంటూ తన తల్లిదండ్రుల గురించి కూడా తప్పుడు సమాచారం ఇచ్చింది. మొత్తంగా ఎంక్వైరీ చేస్తే.. తనను దత్తత తీసుకొన్న కుటుంబాన్ని మొత్తంగా చంపితేనే.. ఆస్తిమొత్తం తన వశమవుతుందన్న ఆశతో సాహితి ఈ హత్యలు చేసినట్టు తేలింది. దర్యాప్తును పక్కదారి పట్టించడానికే ఫోన్ నంబర్–దెయ్యం–శబ్దాలు అంటూ.. ఎప్పుడో 2006లో వచ్చిన పుకార్లను ఇప్పుడు సాహితి వాడుకొన్నట్టు విచారణలో తేలింది

# చిక్కుల్లో మార్క్ జుకర్‌బర్గ్..! ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ అమ్మక తప్పదేమో..?



ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ మాతృసంస్థ అయిన మెటా చిక్కుల్లోపడింది. ఐటీ దిగ్గజం అతిపెద్ద యాంటీ ట్రస్ట్ ట్రయల్స్‌ను ఎదుర్కోనున్నది. అమెరికా కాలమానం ప్రకారం సోమవారం నుంచి ట్రయల్స్ మొదలుకానున్నాయి. దాదాపు 37 రోజుల పాటు ఈ ప్రక్రియ కొనసాగనున్నది. యూఎస్ ఫెడరల్ ట్రేడ్ కమిషన్ మెటా కంపెనీకి ప్రశ్నలు సంధించబోతున్నది. మార్కెట్‌లో గుత్తాధిపత్యం ఆరోపణలపై ఫెడరల్ ట్రేడ్ చేసిన విషయం తెలిసిందే. ఈ రెండు ఆ కంపెనీకి అతిపెద్ద వ్యాపార స్తంభాలుగా నిలిచాయి. వాట్సాప్, కమిషన్ ఒత్తిడి తెచ్చే అవకాశాలున్నట్లు సమాచారం.వాస్తవానికి పోటీలో లేకుండా తప్పించేందుకు దీర్ఘకాలిక వ్యూహంలో భాగంగానే ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌ని మెటా కొనుగోలు కొనుగోలు చేసిందని.. ఈ ప్లాన్ కింద మొదట ఇన్‌స్టాగ్రామ్, ఆపై వాట్సాప్‌ను కొనుగోలు చేసినట్లుగా ఆరోపించింది. దీన్ని బట్టి వారి వ్యూహం ఏంటో అర్థమవుతుందని కమిషన్ అభిప్రాయపడింది.

# వైసీపీలో వింత పరిస్థితి.. నియోజకవర్గ సమన్వయకర్తలు కావలెను



**అమరావతి** :అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి వైసీపీలో తీవ్ర నిస్తేజాన్ని తీసుకువచ్చింది. 30 ఏళ్ల అధికారం గ్యారెంటీ అన్న కలలు కల్లలైపోవడంతో వైసీపీలో బాటమ్ టు టాప్ నేతలు అంతా డీలా పడ్డారు. అయితే ఎన్నికలు ముగిసిన పది నెలలకు నేతలు కాస్త తేరుకున్నట్లు కనిపిస్తున్నారు. ఇదే సమయంలో పార్టీ కూడా బలోపేతంపై దృష్టి పెట్టింది. పార్టీలో కీలకమైన రాజకీయ సలహాల మండలిని పునర్ వ్యవస్థీకరించింది. అధినేతకు రాజకీయ సలహాలిచ్చేందుకు ఏర్పాటు చేసిన పీఏసీలో దాదాపు 33 మందిని నియమించారు. ఇందులో అన్నివర్గాలు, ప్రాంతాల వారికి చోటివ్వడంతో తమ ఆలోచనలను పార్టీ దృష్టికి తీసుకువెళ్లే అవకాశం ఉందని కేడర్ భావిస్తోంది. అయితే ఈ మార్పుతో పాటు పార్టీ మరో కీలక నిర్ణయం తీసుకోవాలని సూచనలు వస్తున్నాయి.ఎన్నికలకు 175/175 టార్గెట్ గా వైసీపీ ప్రచారం చేసుకుంది. అయితే సీట్ల సాధన అటుంచితే.. ఇప్పుడు 175 నియోజకవర్గాల్లో సగానికి పైగా ఇన్చార్జిలు లేకపోవడంతో కేడర్ డీలాపడుతున్నారు. రాజీనామాలో కొన్నిచోట్ల, ఎన్నికలకు ముందు చేసిన మార్పులతో కొన్నిచోట్ల ఇన్చార్జిలు లేకపోయారని అంటున్నారు. చిలకలూరిపేట, ఒంగోలు వంటి కొన్ని నియోజకవర్గాల్లో ఇన్ చార్జులను నియమించినప్పటికీ, ఇంకా చాలా చోట్ల సమన్వకర్తలు లేరనే టాక్ వినిపిస్తోంది. ప్రధానంగా గత ఎన్నికలకు ముందు పార్టీ చేసిన మార్పులతో నియోజకవర్గాలు మారిన నేతలు.. అక్కడ ఉండలేక, వెనక్కి రాలేక సతమతమవుతున్నట్లు చెబుతున్నారు. ఎన్నికలకు ముందు సుమారు 80 నియోజకవర్గాల్లో మార్పులు చేశారు. ఇందులో కేవలం రెండు చోట్ల మాత్రమే గెలుపొందారు. సంతనూతలపాడులో తాటిపర్తి చంద్రశేఖర్, దర్శిలో బూచేపల్లి శివప్రసాద్ మాత్రమే ఎన్నికయ్యారు. దీంతో ఎన్నికల ముందు చేసిన ప్రయోగం విఫలమైందనే అభిప్రాయమే ఎక్కువగా ఉంది. అయితే ఇలా మార్చిన వారిని మళ్లీ సొంత స్థానాలకు పంపడంలో వైసీపీ ఆసక్తి చూపకపోవడంతో పార్టీ సమన్వయకర్తలు అందుబాటులో ఉండటం లేదని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం సగం నియోజకవర్గాలలో పార్టీ ఇన్చార్జులు పత్తాలేకపోవడంతో పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని అంటున్నారు. పార్టీ కార్యక్రమాలు కూడా నడవడం లేదని చెబుతున్నారు. ఎన్నికలకు ముందు కొత్త స్థానాలకు వెళ్లిన నేతలు అక్కడ ఎదురుగాలి వీయడంతో ఫలితాలు వచ్చాక మళ్లీ ఆ నియోజకవర్గాల వైపు కన్నెత్తి చూడలేదని అంటున్నారు. నేతలకు సంబంధం లేనిచోట, అసలు వారికి పరిచయం, అవగాహన లేనిచోటకు పంపడం, ఆ తర్వాత ఓటమితో నేతలు మళ్లీ ఆ నియోజకవర్గాల వైపు చూడటం లేదని చెబుతున్నారు. అదేసమయంలో రాజకీయాలకు కొత్తగా వచ్చివారిని కూడా కొన్ని నియోజకవర్గాలకు ఇన్ చార్జిలుగా నియమించారు. అలాంటివారు కూడా ఓటమి తర్వాత మళ్లీ పాలిటిక్స్ అన్న పేరు ఎత్తడం మానేశారు.ఈ పరిస్థితుల్లో ఇన్ చార్జిలను మార్చాలని కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. అయితే పార్టీ ఇంతవరకు ఈ సమస్యపై దృష్టి పెట్టలేదని అంటున్నారు. దీంతో హైకమాండ్ ఆలోచన ఏంటో అంతుబట్టడం లేదని ఆవేదన చెందుతున్నారు. మరో ఏడాదిలో స్థానిక ఎన్నికలు జరగనున్నాయని, బలమైన కూటమి ప్రభుత్వాన్ని ఢీకొట్టాలంటే సమర్థులైన ఇన్ చార్జులు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం చాలా నియోజకవర్గాల్లో స్థానికేతర నేతలు ఉండటంతో స్థానిక ఎన్నికలను ఎదుర్కోవడం సవాలే అంటున్నారు. ఈ పరిస్థితులను పార్టీ ఎలా చక్కదిద్దుతుందో చూడాల్సివుందని అంటున్నారు.

# అమరావతి జోష్ అంతా ఇంతా కాదు.. కాదన్నవారే వస్తున్నారే



**అమరావతి:**ఏపీ రాజధాని అమరావతి విషయంలో జోష్ మరింత పెరిగింది. నిజానికి ఒకప్పుడు రాజధాని విషయాన్ని పక్కన పెట్టిన ఆర్థిక సంస్థలు కూడా ఇప్పుడు క్యూ కడుతున్నాయి. రాష్ట్రంలో కూటమి సర్కారు వచ్చిన దరిమిలా.. ఆర్థికంగా గూడగట్టి అయినా.. వచ్చే ఎన్నికల లోపే.. రాజధాని అమరావతిని పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. దీనికి సంబంధించి కేంద్రం నుంచి ఆర్థికరూపంలో కొంత వెసులుబాటు వచ్చింది. ప్రపంచ బ్యాంకు కూడా పరిమితులతో కూడిన రుణాన్ని అందించేందుకు రెడీ అయింది.దీంతో పాటు ఆసియా అభివృద్ధి బ్యాంకు కూడా.. రాజధానికి రుణం అందించేందుకు రెడీ అయింది. ఇలా మొత్తంగా.. రాజధానిని కొంత మేరకు ప్రారంభించేందుకు ఆయా సంస్థలు రుణాలు అందించాయి. అయి తే.. అనుకున్న లక్ష్యం చేరేందుకు.. ఇవి మాత్రమే సరిపోయే పరిస్థితిలేదు. ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రభుత్వం మరిన్ని మార్గాలను అన్వేషించడం ప్రారంభించింది. ఈ క్రమంలో కొందరు పిలిస్తే వచ్చారు. మరికొందరు పిలవకుండానే వస్తున్నారు.ఈ నేపథ్యంలో తాజాగా మరికొన్ని దేశీయ బ్యాంకులు కూడా.. అమరావతికి రుణాలు ఇచ్చేందుకు ముం దుకు రావడం గమనార్హం. వీటిలో జర్మనీ బ్యాంక్ కేఎఫ్‌డబ్ల్యూ రూ.5 వేల కోట్లు ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇది ఊహించని పరిణామం. అదేవిధంగా దేశీయ బ్యాంకులు ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, ఎస్‌బీఐల కన్సార్షియం(ఉమ్మడిగా) కూడా రాజధాని నిర్మాణానికి నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చా యి. అలాగే.. ఇతర ఆర్థిక సంస్థలు కూడా..రుణాలు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేయడం గమనార్హం.పరుగులు ఖాయం..ప్రస్తుతం రాజధాని నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ నిధులు అందడంతో.. పనులు వేగంగా ముందుకు సాగేందుకు అవకాశం ఏర్పడింది. ఈ నెల 15-20 మధ్య ప్రధాని నరేంద్ర మోడీని పిలిచి.. శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని సర్కారు భావిస్తోంది. అన్నీ అనుకున్నట్టుగా జరిగితే.. ఈ క్రతువు నిర్వి ఘ్నంగా ముందుకు సాగనుంది. తద్వారా వచ్చే మూడేళ్లలోనే రాజధాని నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉంది.

# జవహర్‌కు బాబు గ్రీన్ సిగ్నల్.. తెరవెనక ఏం జరిగింది



**గుంటూరు:**టీడీపీ మాజీ మంత్రి, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కొత్తపల్లి శ్యామ్యూల్ జవహర్‌కు సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిందని తెలుస్తోంది. గత ఎన్నికల్లో టికెట్ త్యాగం చేసిన జవహర్.. కొన్నాళ్లుగా మౌనంగా ఉన్నారు. గతంలో ఆయన మంత్రిగా ఉన్న సమయంలో ఆయన పార్టీ తరఫున , ప్రభుత్వం తరఫున బలమైన గళం వినిపించారు. ముఖ్యంగా వైసీపీలోని ఎస్సీ నాయకులు చేసే విమర్శలకు బలమైన కౌంటర్లు కూడా ఇచ్చారు.అయితే.. గత ఎన్నికల్లో ఆయనకు టికెట్ దక్కని దరిమిలా.. జవహర్ మౌనంగా ఉంటున్నారు. పైగా.. ఆ యన సొంత నియోజకవర్గం తిరువూరులోనే ఏదో పొరుగు నేతను చూస్తున్నట్టుగా చూస్తున్నారన్న విమ ర్శలు కూడా ఉన్నాయి. తిరువూరు నియోజకవర్గం నుంచి 2019లో పోటీ చేసిన జవహర్.. ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ, ఆయన ఓడిపోయారు. ఇక, 2024కు వచ్చే సరికి ఆయన గ్రాఫ్ పెరిగినప్పటికీ.. గుంటూరు జిల్లాకు చెందిన కొలికపూడి శ్రీనివాసరావును చంద్రబాబు ఎంచుకున్నారు.ఈ క్రమంలో నామినేషన్ల ఘట్టానికి ముందు అనూహ్యంగా కొలిక పూడికి ఇక్కడి టికెట్ ఇచ్చారు. దీంతో జవహర్ హర్ట్ అయ్యారు. ఇక, అప్పటి నుంచి ఆయన పార్టీ కార్యాలయానికి కూడా రావడం తగ్గించారు. అయితే.. చంద్రబాబు పెట్టుకున్న ఆశలు.. ఆయన వ్యూహాలను కొలిక పూడి ఛిద్రం చేశారన్న చర్చ పార్టీలో ఉంది. దీంతో చంద్రబాబు మరోసారి జవహర్ వైపు చూస్తున్నారు. తాజాగా దేవినేని ఉమా కుమారుడి ఫంక్షన్ లోనే జవహర్‌తో చంద్రబాబు చర్చించినట్టు తెలిసింది.నియోజకవర్గంలో యాక్టివ్ కావాలని.. ప్రజల సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని.. ఆయన జవహర్ కు సూచించినట్టు సమాచారం. అంతేకాదు.. ఏ అవసరం వచ్చినా.. నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కూడా.. చంద్రబాబు చెప్పినట్టు తెలిసింది. దీంతో జవహర్ మళ్లీ యాక్టివ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటి వరకు జవహర్ సుప్తచేతనావస్థలో ఉండడం.. కొలిక పూడి వివాదాలకు కేంద్రంగా మారడంతో వైసీపీ పుంజుకునే పరిస్థితి వచ్చింది. దీనికి అడ్డుకట్ట వేస్తూ.. ఉభయ కుశలోపరి అన్నట్టుగా చంద్రబాబు తీసుకున్న నిర్ణయం.. తిరువూరు టీడీపీలో జోష్ నింపుతోంది.

# అభిమానుల హృదయాలను గెలుచుకున్న విజయ్ గారి నిరాడంబరత



**చెన్నై** :తమిళ సూపర్ స్టార్ విజయ్ మరోసారి తన నిరాడంబరతతో అభిమానుల హృద యాలను గెలుచుకున్నారు. అంబేద్కర్ జయ ంతి సందర్భంగా ఆయన చేసిన ఒక సాధార ణమైన పని ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తమిళగ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడు అయిన విజయ్, చెన్నైలోని పల్లవక్కంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి నివాళులర్పించడానికి ఎలాంటి హంగులు లేకుండా ఒక సాధారణమైన కారులో వచ్చారు. ఆయన వెంట పెద్దగా హడావుడి లేదు, కేవలం కొద్దిమంది సన్నిహితులు మాత్రమే ఉన్నారు.విజయ్ స్వయంగా విగ్రహానికి పూలమాల సమర్పించి, చేతులు జోడించి అంబేద్కర్ గారికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ దృశ్యం అక్కడున్న వారిని ఎంతగానో ఆకట్టుకుంది. ఒక పెద్ద సినీ నటుడు, రాజకీయ నాయకుడు అయి ఉండి కూడా ఇంత సాధారణంగా రావడం చూసి అభిమానులు ఆశ్చర్యపోయారు.ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. విజయ్ గారి నిరాడంబరతను చూసి అభిమానులు ముగ్ధులవుతున్నారు. “ఇంత పెద్ద స్టార్ అయి ఉండి కూడా ఎంతో సింపుల్‌గా ఉండటం ఆయన గొప్పతనాన్ని తెలియజేస్తుంది” అంటూ కామెంట్లు పెడుతున్నారు. మరికొందరు “సామాన్యుడిలా వచ్చి అంబేద్కర్ గారికి నివాళులర్పించడం ఆయన మంచి మనసుకు నిదర్శనం” అని కొనియాడుతున్నారు.

విజయ్ గారి సింప్లిసిటీని మెచ్చుకుంటూ అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఆయన చేస్తున్న ఈ సాధారణమైన పనులు ఆయనపై మరింత అభిమానాన్ని పెంచుతున్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. భవిష్యత్తులోనూ విజయ్ గారు ఇలాగే ప్రజల మనిషిగా ఉంటారని అభిమానులు ఆశిస్తున్నారు.

# ఏపీ పాలిటిక్స్‌లో కొత్తా దేవుడండీ.. ఏపీకి కొత్త నేత ఏబీవీ



**అమరావతి:**రాష్ట్రంలో కొత్త రాజకీయ నేత రానున్నారు. తానే స్వయంగా ప్రకటించినట్టు ఇప్పటికే ఆయన రాజకీయాల్లోకి వచ్చేసే ఉంటారు. ఆయనే ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్, కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఆలూరి బాల వెంకటేశ్వరరావు ఉరఫ్ ఏబీ వెంకటేశ్వర రావు. దీంతో ఏపీలో ఆయనపర్వం ప్రారంభం కానుంది. వస్తూ వస్తూనే ఆయన ఏం చేస్తారన్నది పక్కన పెడితే.. లక్ష్యం-కార్యం.. అన్నీ ఆయన మాటల్లోనే స్పష్టంగా కనిపించాయి. జగన్-జగన్-జగన్ ఈ మూడు నినాదాలతోనే ఆయన రానున్నారు. జగన్ కేంద్రంగా పోరాటం చేసేందుకు ప్రత్యేకంగా ఆయన రంగంలోకి దిగుతున్న సంకేతాలు ఇచ్చేశారు.ప్రస్తుతం ఏబీవీ ఏ పార్టీలో చేరనున్నారు? అనేది కూడా ఆసక్తిగానే ఉంది. ప్రస్తుతం ఉన్న అంచనాల ప్రకారం.. అయితే, టీడీపీ, లేకపోతే జనసేన ఈ రెండు పార్టీల్లోనే ఏబీవీకి స్వేచ్ఛ, ఇతరత్రా అవకాశాలు కనిపిస్తున్నాయి. పైగా.. ఆయన ఎంచుకున్న లక్ష్యం కూడా.. నెరవేరాలంటే..(జగన్‌ను ఢీకొట్టే వ్యూహం) ఆయన ఈ రెండు పార్టీలకు మినహా బీజేపీలో చేరితే అయ్యే పనికాదు.ఇక, ఏబీవీ చెప్పిన సారాంశం ప్రకారం.. ఆయన జగన్ అక్రమాలను, అవినీతిని, వైసీపీ ఏలుబడిలో జరిగిన దుర్మార్గాలను వెలికి.. తీస్తానని చెబుతున్నారు. ఇప్పటి వరకు టీడీపీ ప్రభుత్వం కూడా.. ఇదే చేసిన దరిమిలా.. ఆయన ఏం చేస్తారన్నది చూడాలి.అయితే.. ఏబీవీ ద్వారా.. జగన్‌పై నిరంతరం.. గతంలో రఘురామకృష్ణరాజు మాదిరిగా యుద్ధం చేసే అవకాశం ఉంటుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. గతంలో రఘురామ కూడా.. నిరంతరం ... జగన్ తప్పులు ఎత్తి చూపుతూ.. సోషల్ మీడియా సహా.. ఇతర ప్రధాన మీడియాల్లోనూ చర్చలకు వచ్చారు. ఇప్పుడు ఏబీవీ కూడా అదే పాత్రను దాదాపు పోషించే అవకాశం ఉంటుంది. ఇక, చట్టసభల్లోకి అడుగు పెడతారా? పెట్టరా? అనేది ఆయన చేరే పార్టీని బట్టి.. ఆయన వేసే అడుగులను బట్టి ఉంటుంది. ఇప్పటికిప్పుడు ఈ విషయంపై తేల్చే పరిస్థితి లేదు.కానీ, జగన్ కేంద్రంగా రాజకీయాలు చేయాలని అనుకుంటున్న నేపథ్యంలో ఏబీవీ పాత్రను హైలెట్ చేసేందుకు మీడియా కూడా సిద్ధంగానే ఉంటుంది. సో.. ఆయన పాత్ర పరిమితం కాదు.. అపరిమితమనే చెప్పాలి. అయితే.. ఇలాంటి వారిని జగన్ చాలా మందే చూశారంటూ..ఏబీవీ ప్రకటన తర్వాత.. వైసీపీ నుంచి విసుర్లు వచ్చాయి. జగన్ ఇలాంటి వారితోనే కాదు.. ఎంతో మందితో పోరాడిన ధీశాలి అంటూ.. మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించేశారు. సో.. వైసీపీ కూడా రెడీ అయిపోయింది. ఇక, రాజకీయంగా చూసుకుంటే..ఏబీవీని అనుసరించేవారు ఎవరు? ఆయన విధానాలతో పొసిగేది ఎవరికి అనేది తేలాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఏబీవీ రాక మాత్రం ఖాయమైనా.. ఆయన ఎంచుకు పంథాలో ఎంత దూరం వెళ్తారు? ఎలా విజయం దక్కించుకుంటారన్నది మాత్రం చూడాలి.

# కారుమూరిని తిట్టేందుకు ఇన్ని బూతులు వాడాలా వర్మగారు



**పశ్చిమగోదావరి:**ఒకరు తప్పు చేశారని వేలెత్తి చూపే వేళ.. మాటలు అనే వారు అదే తప్పు చేయకుండా ఉండాలి. నువ్వు ఒకటంటే నేను రెండు అంటా? అంటూ విరుచుకుపడటంలో అర్థం లేదు. నేతల మాటల మీద విమర్శలు పెరుగుతూ.. గౌరవప్రద రాజకీయాల దిశగా ఏపీలో అడుగులు పడాలని ఆశించే వారి సంఖ్య పెరుగుతోంది. ఇలాంటి వేళ.. కొందరు నేతలు ఇష్టారాజ్యంగా విర్రవీగుతున్న వేళ.. వారిని సంస్కారవంతమైన భాషలో కౌంటర్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. అందుకు భిన్నంగా నోటికి వచ్చినట్లుగా తిట్టే నేతను.. అంతకు రెట్టింపు స్థాయిలో తిట్టేయటంలో అర్థం లేదు.తాజాగా అలాంటి పనే చేసి అందరిని విస్మయానికి గురి చేస్తున్నారు కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ. పెద్ద మనిషిగా ఉన్న ఆయన నోటి నుంచి తాజాగా వచ్చిన మాటల్ని తప్పు పడుతున్నారు. మాజీ మంత్రి, వైసీపీ నేత కారుమూరి నాగేశ్వరరావుపై మాటల దాడి చేశారు. మాజీ మంత్రి కారుమూరి మాటలు ఎలా ఉంటాయో తెలిసిందే. ఆయన్ను తప్పు పట్టే క్రమంలో.. వర్మ సైతం అలాంటి భాషను ఎంచుకోవటంలో అర్థం లేదు.తాజాగా పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలిలో ఆదివారం పలు డెవలప్ మెంట్ పనుల్లో పాల్గొన్న ఆయన కారుమూరి నాగేశ్వరరావుపై తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. “ఎర్రిపప్ప కారుమూరి తణుకు మున్సిపాలిటీలో వందల కోట్లు టీడీఆర్ నిధులు స్కామ్ చేశాడు. ఈ పిచ్చి నా.. కొ.. త్వరలో జైలుకు వెళ్లి చిప్ప కూడా తింటాడు’ అని ఒక సందర్భంలో మరో సందర్భంలో.. ‘ఎర్రిపప్పకారుమూరి.. నీ నాలుక కోసేస్తాం. కాళ్లు చేతులు నరికేస్తాం. అన్నీ మూసుకుని ఇంట్లో కూర్చో’ అంటూ ఇష్టారాజ్యంగా చేసిన వ్యాఖ్యల్ని తప్పు పడుతున్నారు.కారుమూరితో పాటు వైసీపీ సీనియర్ నేతలు కొడాలి నాని.. పేర్ని నాని.. అనిల్ కుమార్ యాదవ్.. అంబటి రాంబాబు.. సిదిరి అప్పలరాజు పైనా విరుచుకుపడ్డారు. కేంద్ర సహాయ మంత్రి హోదాలో ఉండి.. ఈ తరహా భాషను ఉపయోగించటాన్ని తప్పు పడుతున్నారు.

# గ్రూప్ 1 పరీక్షల్లో భారతదేశ చరిత్రలోనే అతి పెద్ద స్కామ్

**హుజురాబాద్** :హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు గ్రూప్ వన్ రిక్రూట్మెంట్ విషయం పైన తెలంగాణ భవన్ లో నిర్వహించిన ప్రెస్మీట్లో ఆయన షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ గ్రూప్ 1 పరీక్షలలో భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద స్కాం జరిగిందని ఆయన ఆరోపించారు. గ్రూప్ వన్ మెయిన్స్ కు ఒక హాల్ టికెట్, ప్రిలిమ్స్ కు మరొక హాల్ టికెట్ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.పరీక్ష రాయకుండానే పదిమందికి ఫలితాలు: పాడి కౌశిక్ రెడ్డి ఆరోపణఅంతేకాదు పరీక్ష రాసింది 21,093 మంది అయితే ఫలితాలు 21 వేల 103 మందికి ఇచ్చారని, పరీక్ష రాయకుండానే పదిమందికి ఫలితాలు ఎలా ఇచ్చారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. హాల్ టికెట్ పక్కపక్కనే ఉన్న 654 మందికి ఒకే మార్కులు వచ్చాయని, ఇది ఎలా సాధ్యమో చెప్పాలని ఆయన నిలదీశారు. ప్రొఫెసర్ల తో ఎందుకు వీటిని కరెక్షన్ చేయించలేదు చెప్పాలని ఆయన ప్రశ్నించారు.ఇదే సమయంలో పలు అనుమానాలను వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సెంటర్ నెంబర్ 19 లో పరీక్ష రాసిన మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ కోడలుకు 206 ర్యాంకు వచ్చిందని, ఎస్టీలలో ఈమెకు ఫస్ట్ ర్యాంకు వచ్చిందని, ఇక ఈ వ్యవహారం పైన తనకు అనుమానం ఉందని ఆయన అన్నారు .పేపర్ కరెక్షన్ లో తప్పులు.. ఇదే ఉదాహరణఇక పూజిత రెడ్డి అనే అమ్మాయి పరీక్ష రాయగా ఆమెకు 483 మార్కులు వచ్చాయని, ఆమె రీకౌంటింగ్ పెట్టుకుంటే 423 మార్కులు



వచ్చాయని పేర్కొన్నారు. రీకౌంటింగ్ చేస్తే 60 మార్కులు తగ్గాయని, అంత వ్యత్యాసం ఎలా ఉంటుంది అంటూ పాడి కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. ఒక పేపర్ కరెక్షన్ లో ఎన్ని తప్పులు ఉన్నాయో ఈ వ్యవహారంతో అర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు.గ్రూప్ 1 పరీక్షల స్కాం పై సిబిఐ ఎంక్వయిరీ వెయ్యాలిఇక గ్రూప్ వన్ పరీక్షల స్కాం పైన జుడిషియల్ ఎంక్వయిరీ లేదా సిబిఐ ఎంక్వయిరీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రూప్ వన్ లో కోట్ల రూపాయల స్కామ్ జరిగిందని దీనిని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వ హయాంలో ఏదైనా పేపర్ లీక్ జరిగితే వెంటనే రద్దు చేశామని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటిదేమీ చేయడం లేదని పేర్కొన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and
printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA-502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524,